# పెద్దలకు మాత్రమే



# సెంటర్ సెన్సేషన్

ఎస్. నాగేశ్వరరావు

## శోభనం

### హెచ్చరిక

ఇప్పుడు మీరు సెంటర్ సెన్సేషన్ కథ చదువుతున్నారు. ఈ కథలు పెద్దలకు మాత్రమే ప్రత్యేకించి రాయిస్తున్నవి. సకుటుంబంగా చదువుకునే ఆంధ్రభూమిలో పర్సనల్‌గా చదువుకునే కథ సెంటర్ సెన్సేషన్. (పిల్లలు చదవకూడదని అనుకుంటే) మీరు మాత్రమే చదువుకుని చిన్నవాళ్ళు చదవకుండా జాగ్రత్తపడేందుకు ఒక సౌకర్యం కూడా వుంది. సెంటర్ సెన్సేషన్ కేవలం 'అడల్ట్ స్టోరీ' అనుకున్నవాళ్ళు ఈ కథ నాలుగు పేజీలు 'ఫక్'మని లాగేస్తే పుస్తకంనుంచి వేరైపోతాయి.

ఈ పేజీలని మీరు మంచి మూడ్‌లో వున్నప్పుడు మళ్ళీ చదువుకోడానికి అనుకూలంగా ఇంచక్కాగా సెంటర్ సెన్సేషన్ కలెక్షన్‌గా ఫైల్ చేసుకోవచ్చు.

"ఇదుగోండి సార్. మీ నాన్నగారి దగ్గర్నుంచనుకుంటా ఉత్తరం" ముసిముసిగా నవ్వుకొంటూ ఓ కార్డుముక్కను క్లర్క్ వర్ధనరావు చేతిలో పెట్టాడు ఆఫీసు ప్యూను రాజలింగం.

"ఇతరుల ఉత్తరాలు చదవద్దని ఎన్నిసార్లు చెప్పాలి" గట్టిగా అరిచాననుకొన్నాడు వర్ధనరావు. కానీ ఆ మాటలు గొంతులోనే ఉండిపోయాయి. అసలే సెక్షనాఫీసరు చుట్టం. ఇంకా నయం చేతికిచ్చాడు.

వాడికో థాంక్స్ చెప్పి ఉత్తరం చదవడం ప్రారంభించాడు.

చిరంజీవి వర్ధనానికి,

నీ తండ్రి ఆశీర్వదించి వ్రాయునది మేము ఇక్కడ క్షేమం. నీవు అక్కడ క్షేమంగా ఉండాలని సదా భగవంతుని ప్రార్థిస్తూ ఉన్నాము. ముఖ్యంగా ఈ ఉత్తరం వ్రాస్తున్న కారణం ఏమంటే ఈ నెల పదిహేడో తారీఖున అంటే వచ్చే శుక్రవారం నీ శోభనం ముహూర్తం నిర్ణయించాం. ఆఫీసులో ఇన్‌స్పెక్షన్, సెలవు లేదు అంటూ తాళి కట్టీకట్టగానే వెళ్ళిపోయావు. ఈసారి అలాగున కుదరదు. ఒక వారం సెలవు మంజూరు చేయించుకురా! ఆ అన్నట్టు అక్కడ మిషను అప్పడాలు దొరుకుతాయి కదా! ఓ అరడజను పేకెట్లు పట్టుకురా! ఈ ఉత్తరాన్నే పెళ్ళిగాములా భావించి వెంటనే బయలుదేరు. మీ అమ్మ నిన్ను అడిగినట్లు చెప్పమంది.

ఆశీస్సులతో
రామసుబ్బయ్య

'ఛఛ ఈ ముసలాడికి అస్సలు బుద్ధిలేదు. ఇలాంటి విషయాలు కార్డు మీదే వ్రాయాలా? కవరు మీద వ్రాస్తే ఈయన సొమ్మేంపోయిందో' మనసులోనే తిట్టుకొంటూ ఉత్తరం ముగించి తలపైకెత్తాడు.

అప్పటికే ఈ విషయం ఆఫీసులో సగం మందికి పైగా తెలిసిపోయినట్లుంది. అందరూ వర్ధనం వేపే చూస్తూ ముసిముసినవ్వులు నవ్వుకోసాగారు.

ఆఖరికి ఎత్తుపళ్ళ టైపిస్టు దమయంతి కూడా పేపరడ్డం పెట్టుకొని మరీ నవ్వసాగింది.

తన కోపాన్నంతా కూర్చున్న కుర్చీ మీద చూపించి వడివడిగా ప్రక్క సెక్షన్‌లోకి అడుగుపెట్టాడు.

"ఏంట్రా ఈ వేళపుడు దయచేసావ్! ఏవన్నా విశేషమా?" కూతుహలంగా అడిగాడు పాండురంగారావు.

"ఆ చాలా పెద్ద విశేషమే. మా ఢాకూ నా ఫస్ట్‌నైట్‌కి ముహూర్తం పెట్టాడు. అర్జెంటుగా రమ్మని రాశాడు" విచారంగా అన్నాడు వర్ధనరావు.

"దానికి అలా ఆముదం తాగినట్లు మొహం పెడతావేంరా? హేపీగా పోయి ఎంజాయ్ చేయక"

"అదని కాదురా నాకా ఇంతవరకు అలాటి అనుభవం లేదు. ఒకవేళ ఫస్ట్‌నైట్‌లో ఫెయిల్ అయితే" అనుమానం వెలిబుచ్చాడు.

"అందుకే పెళ్ళి నిశ్చయమయిన దగ్గర్నుంచీ నీకుచెప్తూనే వచ్చాను. ఒక్కసారయినా ఆ అనుభవం సంపాదించరా అని. నా మాటల్ని తేలిగ్గా కొట్టిపారేశావు. ఇప్పుడనుభవించు" కోపంగా అన్నాడు పాండురంగం.

"నువ్వే అలా అంటే ఎలారా! ఈ గండం ఎలా అయినా గట్టెక్కేలా చూడు" బతిమిలాడటం

ఇప్పుడు మీరు సెంటర్ సెన్సేషన్ కథ
రెండో పేజీ చదువుతున్నారు.

ప్రారంభించాడు వర్ధనరావు.

"సరే సాయంత్రం కొంచెం ందలాడే నీ దుకాణం కట్టేసి బ్లూఫాక్స్ దగ్గరకి వచ్చేయి. నేన్నినక్కడ రిసీవ్ చేసుకుంటాను" హుషారుగా అన్నాడు పాండురంగం

"బ్లూ ఫాక్స్ ఎందుకు" అనుమానంగా అడిగాడు.

"ఎందుకేమిట్రా మొదటిసారిగా నీకు ఆ అనుభవాన్ని రుచి చూపిస్తూంటే ముందు నాకు పార్టీ ఇవ్వొద్దూ"

"ఓరి నీ అసాధ్యం గూలా. ఇదా నీ ప్లాను. సరే అవసరం నాది. ఇవ్వక ఛస్తానా! ఇదుగో ముందే చెప్తున్నాను ఒక డావ్ దాటి ఛస్తే ఖర్చు పెట్టను. అందుకిష్టమయితే నే"

"ఓకే అవన్నీ అక్కడ మాట్లాడుకోవల్సిన విషయాలు. మా దుర్వాసుడు ఇటే చూస్తున్నాడు. నువ్వు కాసేపు ఇక్కడున్నావంటే కథాకళీ ఆడేస్తాడు. 6కి బ్లూఫాక్స్ లో కలుద్దాం" ఇంకేం మాటలు లేవన్నట్లుగా ఫైలులో తలదూర్చేశాడు పాండురంగం.

* * *

"ఒరేయ్ గంట నుంచీ చూస్తున్నాను. చెప్తాను, చెప్తాను అంటూనే నాలుగు పెగ్గులు లాగించావు, ఇంకో పెగ్గుకు ఛస్తే డబ్బులియ్యను" విసుగ్గా అన్నాడు వర్ధనరావు.

"వస్తున్నారా! నీ విషయానికే వస్తున్నా. సత్యం అని నాకు తెలిసిన బ్రోకరొకడున్నాడు. ఇలాటివి కుదర్చడంలో మా దిట్టలే! నాకెప్పుడూ వాడే ఎరేంజ్ చేసి పెడుతుంటాడు. నీ దగ్గరికి వచ్చేముందే వాడిని కలిసాను. ఎనిమిదింటికి కళాభవన్ దగ్గర కలవమన్నాడు"

"మరి తొందరగా కానివ్వు. అప్పుడే ఏడున్నర దాటింది" అంటూ హడావుడి పెట్టాడు వర్ధనరావు.

బిల్లు వందరూపాయలు దాటి, నా ఆ అనుభవం కావాలనే తొందరలో అంతగా పట్టించుకోలేదు వర్ధనరావు. నిజానికతనికి ఎంతో ఎక్షయిటింగ్‌గా వుంది. చిన్నతనం నుండీ అతనికి ఆడవాళ్ళంటే తగని సిగ్గు. వాళ్ళతో ఒక్కమాట మాట్లాడటానికి ముప్పైఆరు వంకరలు తిరుగుతాడు. అలాటిది ఒక్కసారిగా ఏ మాత్రం పరిచయం లేని ఆడదానితో మాట్లాడటమే కాకుండా ఆమెతో శారీరకంగా కలవబోతున్నాడంటే ఓహ్! ఎంతో థ్రిల్ ఫీలవసాగాడు.

డబ్బులు చెల్లించి పది నిముషాల్లో కళాభవన్ ప్రాంతానికి సమీపించారిద్దరూ!

"రండి సార్. మీ కోసమే ఎదురుచూస్తున్నాను" ముఖమంతా చిరునవ్వు పులుముకొంటూ ఆహ్వానం పల్కాడా కొత్త వ్యక్తి.

"ఏమోయ్ అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయా" మాటల్లో కాస్త దర్పం ఒలకబోశాడు పాండురంగం

"అన్నీ రెడీ సార్. మీదే ఆలస్యం" అంటూ ప్రక్క సందులోకి దారితీసాడు ఆ వ్యక్తి.

ఇద్దరూ ఆ కొత్త వ్యక్తిని అనుకరించసాగారు. కొంతదూరం నడిచాక ఆ వ్యక్తి ఒక పాత పెంకుటిల్లు ముందుఆగి తలుపుతట్టాడు.

కిర్రుమన్న చప్పుడుతో తలుపు కాస్త తెరుచుకుంది. "ఎవరూ పాసింజర్లా బేగిలోనికొచ్చేండి. అసలే రైడింగుల గోల ఎక్కువగా ఉంది" అంది ఓ ఆడకంఠం.


ముగ్గురూ లోనికి రావడం ఆలస్యం టక్కున తలుపేసేసి "ఏరా సత్తిగా ఇంతాలీసం సేసినావు"



తింటూనే పాండురంగం వేపు తిరిగి "తొందరగా డబ్బులియ్యండి. నాకవతల బోలెడు పనులున్నాయి బా హడావుడి పెట్టేంది.

"ఎంత" డైరెక్టుగా పాయింటులోకొచ్చేశాడు పాండురంగం.

"ఏభై" వెంటనే సమాధానం.



"ఒరేయ్ ఓ ఏభై తీసి ఆవిడకివ్వు" ఆజ్ఞాపించాడు పాండురంగం

ఇంకా ఆ కొత్త వాతావరణంలో ఇమడలేదేమో ఖంగారుపడిపోయాడు వర్ధనం.

చనువుగా పాండురంగమే వర్ధనం జేబులోనుంచి ఏభై నోటుతీసి ఆవిడకిచ్చాడు.

ఇప్పుడు మీరు సెంబర్ సెన్సేషన్ కథ మూడవ పేజీ చదువుతున్నారు.

ఆ నోటుని విసురుగా అందుకుని "కాంతం ఒసేయ్ కాంతం పాసేంజరొచ్చాడు. లోనికి తీసుకెళ్ళు" అంటూ అక్కడ్నించి వెళ్ళిపోయింది.

తన ఎదురుగా వచ్చి నిల్చొన్న కాంతం అనబడే మనిషి వంక పరిశీలనగా చూడసాగాడు వర్ధనరావు.

సుమారు 25–30 ఏళ్ళ మధ్య వయసుంటుందేమో! ఛామనఛాయ రంగు, తరచుగా కిళ్ళీ వేస్తుందనటానికి గుర్తుగా పళ్ళన్నీ గారపట్టి ఉన్నాయి. ఎత్తుపల్లాలు పుష్కలంగా వున్నాయి.

"ఏందయ్యా గుడ్లు మిటకరించి సూత్తన్నావ్. పద గదిలోకి" అంటూ చనువుగా వర్ధనరావు చేతిని పట్టుకొంది.

దిగులుగా పాండురంగం వేపు చూసాడు వర్ధనరావు.

"మరేం ఫర్వాలేదురా! ఒకసారి రుచి చూస్తే పదేపదే ఇక్కడికే పరిగెత్తుకొస్తావు. నేను బయట వరండాలో ఉంటాను. నీ పని కాగానే వచ్చేయ్. తొందరేం లేదు సుమా!" అంటూ కన్నుగీటి మరీ వెళ్ళిపోయాడు పాండురంగం.

ఎప్పుడు మాయమయ్యాడోగానీ వాళ్ళని అక్కడికి తీసుకొచ్చిన బ్రోకరు కూడా లేదు.

ఇంక మిగిలింది తామిద్దరే.

ప్రక్కనే ఉన్న చిన్న గదిలోకి లాక్కెళ్ళింది వర్ధనాన్ని.

గదిలోకి అడుగుపెట్టడం ఆలస్యం, వెంటనే తలుపులు మూసి "నా మామూలు తియ్యి" దబాయింపుగా అడిగింది.

"అదేమిటే ఆవిడకై ఏభై ఇచ్చాగా" మాటలు తడుముకోసాగాడు వర్ధనం.

"నువ్వేసుకొనేది దాన్నా నన్నా" మరీ పచ్చిగా మాట్లాడసాగింది.

వర్ధనం వెంటనే జేబులో చెయ్యిపెట్టి "ఎంత" నీరసంగా అడిగాడు.

"ముప్పై" ఠక్కున సమాధాన

జేబులోంచి మూడు పదులు తీసి ఆవిడ చేతిలో పెట్టాడు.

ఆ డబ్బుని జాకెట్టులోపల పెట్టి చనువుగా వర్ధనం నడుం చుట్టూ చేయివేసి దగ్గరగా తీసుకుంది.

అంతే! అతడిలో పురుషత్వం మేల్కొంది. తమకంతో ఆమె పెదాల్ని చుంబించబోయాడు.

"ఛీ ఛీ ఎంగిలి" అంటూ మొహం తిప్పేసి "తొందరగా రా" అంటూ చాపమీద వెల్లకిలా పడుకుంది.

ఆవేశం సగంపాళ్ళు దిగిపోయింది వర్ధనానికి.

అయినా ఆమె పడుకొన్న భంగిమచూసి తట్టుకోలేక ఆమె మీదకి వంగి జాకెట్ హుక్సు తీయబోయాడు.

చటుక్కున వర్ధనం చేతిని వారించి "నువ్విచ్చే బోడి ముప్పైకి జాకెట్టు కూడా తియ్యాలా! అలాగే కానిచ్చేయ్" విసుగ్గా అంది.

వర్ధనానికి తలకొట్టేసినట్లయింది. అయినా పాతికేళ్ళ బ్రహ్మచర్యానికి తిలోదకాలిచ్చి ఆవిడ చెప్పినట్లే ఆ అనుభవాన్ని అందుకుని ముగించుకొని బయటపడ్డాడు.

నిజానికతడికి ఎంతో బాధగా ఉంది. తన తొలి అనుభవం ఇంత దారుణంగా ఉంటుందని ఊహించలేదు.

"ఏరా ఎలా ఉంది నీ మొదటి అనుభవం" అంటూ చనువుగా భుజంమీద చేయివేసిన పాండురంగాన్ని ఈడ్చి తన్నాలనిపించింది

**ఈ పేజీతో సెంటర్ సెన్సేషన్ కథ అయిపోతుంది. చదవడం అయిపోగానే (అవసరం అనుకుంటే) దాచేసుకోండి**

వర్దనానికి.

* * *

మైసూర్‌పాక్‌ల అంతాన్ని ఎలా అన్నా చూడాలన్న దీక్షతో తీవ్రంగా ప్రయత్నిస్తున్న వర్దనానికి ఒక్కసారిగా మల్లెపూల గుబాళింపు వేరే లోకానికి తీసుకుపోయింది. ఇంత బ్రహ్మాండమైన సువాసన ఎక్కడ్నుంచబ్బా! తలను గది నలుమూలలా సారించాడు.

తలుపు దగ్గర సిగ్గుతో తలవంచుకొని పాల గ్లాసుతో నిలబడ్డ లతని చూడగానే మంచం దిగి వడివడిగా ఆమెను సమీపించాడు.

ఇద్దరి కళ్ళూ కలుసుకొన్నాయి. క్షణం గడవకుండానే ఆమె కళ్ళు భారంగా కిందికి దిగిపోయాయి. ముందుగా మాట్లాడటానికి ఇద్దరికీ బిడియం. దాన్ని ఛేదిస్తూ కిటికీలో నుంచి ఒక్కసారిగా కిలకిలారావాలు.

"ఒకరినొకరు చూస్తూనే ఈ రాత్రంతా గడిపేస్తారా 'ఏం?'' ఎవరో అమ్మలక్కల గొణుగుడు. వెంటనే ఫెల్లున నవ్వులు.

లాభం లేదు తనే చనువు తీసుకోవాలి అనుకొంటూ వర్దనం తన భార్య లత చేతిని తన చేతిలోకి తీసుకొని మంచం దగ్గరికి తీసుకెళ్ళాడు.

ఇంక మా పని అయిపోయిందన్నట్లుగా కిటికీలోనుంచి చూస్తున్న అమ్మలక్కలందరూ మాయమయ్యారు.

"బాగా ఉక్కగా ఉన్నట్లుంది కదూ'' అదే వర్దనం లతతో మాట్లాడిన తొలిమాట.

కిసుక్కున నవ్వి చేయి పైకెత్తి చూపించింది లత. పైన ఫేను యమా స్పీడుగా తిరుగుతోంది.

వర్దనరావు కూడా 'దొరికిపోయాను' అన్నట్లుగా చిరునవ్వు నవ్వి ఆమె నడుం చుట్టూ చేయి వేశాడు.

మృదువుగా అతడి చేతిని వదుల్చుకొని దూరంగా జరిగింది. వర్దనరావు ఆమెకు మరింత చేరువగా వచ్చి ఆమె మొహాన్ని తన చేతుల్లోకి తీసుకున్నాడు. సిగ్గుతో అరమోడ్పుయిన ఆమె కళ్ళ మీద సుతారం ముద్దు పెట్టుకొని అలాగే ఆ పెదాల్ని కిందికి దించి ఆమె పెదాలతో కలిపాడు. అంతే ఇద్దరి ఒంట్లోనూ విద్యుత్ ప్రవహించసాగింది. మరింత హత్తుకుపోయారిద్దరూ. 'లైటు, లైటు తీయండి'' అంటున్న ఆమె మాటల్ని లెక్క చేయకుండా పూర్తిగా ఆక్రమించుకోసాగాడు. ఇంక ఏం చెప్పినా వినే మూడ్‌లో లేడనుకుందో ఏమో తను కూడా వర్దనానికి సహకరించసాగింది.

* * *

కౌసల్యా సుప్రజా... సుప్రభాతం చెవిన పడగానే మెలకువ వచ్చింది వర్దనానికి. ఒక్కక్షణం తనెక్కడుందీ అర్థం కాలేదు. తన ఛాతిమీద నిశ్చింతగా తల పెట్టుకొని నిద్రపోతున్న లతని చూడగానే అతడి పెదాలు చిరునవ్వుతో విచ్చుకొన్నాయి.

ఇంకా రాత్రి అనుభవం అతడికి కలలాగే వుంది. ఇంత చక్కటి అనుభవాన్ని భార్యతో పంచుకొంటేనే ఆనందం. నాలుగురోజుల క్రితంనాడు తను పొందిన చేదు అనుభవాన్ని బలవంతంగా మనసులోనుంచి చెరిపేసుకొని మరోసారి 'ఈ అనుభవమే కావాలి' అనుకొంటూ అమాయకంగా నిద్రపోతున్న భార్య ముంగురులను ప్రేమగా సవరించసాగాడు వర్దనరావు.

వచ్చేవారం మరో సెంటర్ సెన్సేషన్ *




వాడండి

"ఇప్పుడిప్పుడే మనకు పిల్లలొద్దండీ. అందుకని మీరు నిరోధ్ వాడండి'' శోభనం గదిలో తనను కౌగిలించుకుంటున్న భర్తతో అంది పద్మ.

"ఎలా! నీళ్ళతో వేసుకోవాలా పాలతో మింగాలా?'' అమాయకంగా అడిగాడు శ్రీనివాసులు.

—పద్మశ్రీ (మాణిక్యారం)



క్లిక్

సాధారణంగా విలన్‌లకో లేక మరో పాత్రకో 'ఊతపదాలు' ఉంటుంటాయి.

అయితే 'బొబ్బిలి రాజా'లో వెంకటేష్‌కి 'అయ్యో అయ్యో అయ్యయో' అనే ఊతపదం పెట్టడం— అది 'క్లిక్' కావడం జరిగింది.

ప్రస్తుతం కలెక్షన్లలో రికార్డు సృష్టిస్తున్న 'గ్యాంగ్‌లీడర్'లో హీరో చిరంజీవి 'రఫ్ఫాడించేస్తా' అంటుంటాడు.

ఈ 'ఊతపదం'కూడా బాగా 'క్లిక్' అయింది.

—బి.వి.జగన్మోహన్రావ్

